

# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 04 నవంబర్ | 2023 | పేజీలు:10


## మొదటిరోజు 3 నామినేషన్‌లు





**సూర్యాపేట నవంబర్ 03 మనం ప్రతినిధిః** శాసన సభ ఎన్నికల నేపథ్యంలో మొదటిరోజు గెజిటెడ్ నోటిఫికేషన్ సందర్భంగా జిల్లాలోని నాలుగు నియోజకవర్గాలలో తొలిరోజు సూర్యాపేట, కోదాడ సెగ్మెంట్‌లలో ప్రజావాణి పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా లింగిడి వెంకటేశ్వర్లు నామినేషన్ వేశారు. తుంగతుర్తి నుండి ఎంసిపిఐ అభ్యర్థి యలగందుల వీరపాపయ్య నామినేషన్‌ను ధాఖలు చేయడం జరిగింది. మొత్తం మూడు నామినేషన్‌లు దాఖలయ్యాయి.

## అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు

- అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదు
- బీసీ కాలనీలో ప్లాట్లు లబ్ధిదారులకు దక్కేనా



**నాంపల్లి మనం న్యూస్ :** నాంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాగులమ్మ చెరువు సిక్కంలో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు ఎటువంటి అనుమతులు లేకుండా పరిమితికి మించి అంతస్తులుతో భవన నిర్మాణం చేపడుతున్నారు. నాంపల్లి మండల కేంద్రంలో భూముల విలువ రూ.లక్ష పైగా ఉంది. బస్టాండ్ సెంటర్ కు పక్కనే ప్రభుత్వ నాగులమ్మ చెరువు సిక్కం ఉండడంతో కోట్ల రూపాయలు విలువచేసే నాగులమ్మ చెరువు సిక్కంలో అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతున్నారు. సంబంధిత అధికారులు ముడుపులు ముట్టజెప్పడం తో పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. పంచాయతీరాజ్ నిబంధనల ప్రకారం గ్రామాలలో భవన నిర్మాణం కొరకు రెండు అంతస్తుల వరకే అనుమతులు ఇచ్చే అధికారం ఉంటుంది. అంతకు మించి అంతస్తులు నిర్మించాల ంటే హెచ్ఎండీఏ అనుమతులు తప్పనిసరి. గ్రామపంచాయతీ పరిధిలో అక్రమంగా బహుళ అంతస్తుల నిర్మాణాలు జరుగుతుంటే అడ్డుకునే అధికారం గ్రామ పంచాయతీకి ఉంటుంది, సాక్షాత్తు గ్రామపంచాయతీ ముందే ఈ అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఇక్కడ అధికారులు సర్పంచ్ మాత్రం తమకేమి తెలియనట్టుగా వ్యవహరిస్తున్నారు వర్షం వచ్చి చెరువు నిండితే భవనం మొత్తం నీటిలో మునుగుటది భారీ స్థాయిలో భవన నిర్మాణం చేపడితే చెరువులో నీరు చేరిన తర్వాత భవనం కూలిపోయే ప్రమాదం లేకపోలేదు ఇప్పటికే **మిగతా 2లో...**

## ప్రతి అంశం నిబంధనలకు లోబడి ఉండాలి

- చెక్ పోస్టులు నిరంతరం నిఘా పెంచాం
- ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మార్గమాద్యాల ప్రచురించే వార్తలపై పర్యవేక్షణ
- సమాస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టిని సాధించాంః కలెక్టర్, ఎస్పీ





**సూర్యాపేట నవంబర్ 03 మనం ప్రతినిధిః** జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో ఉన్న చెక్ పోస్టులపై నిఘా పెంచామని కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన విడియోకాన్ఫిరేన్స్‌లో ఎన్నికల వ్యయ పరిశీలకులు విజయ్ నెటకే పలు సుచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని సూర్యాపేట, తుంగతుర్తి, నియోజకవర్గాలకు నియమించిన ఎస్ఎస్‌టి, ఎఫ్ఎస్‌టి, వీఎస్‌టి బృంధాలు, వీరితో పాటు పోలీసు బృంధాలతో వ్యయ ఖర్చులపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... జిల్లా అంతట నియమించిన ఈ బృంధాలు ఖచ్చితంగా అన్ని చెక్ పోస్టులలో నిఘా ఉంచాలని, అక్రమంగా మద్యం తరలిస్తే నగదు, బంగారం, వెండి ఇతర వస్తువులను స్వాదీనం చేసుకోవాలని పేర్కోన్నారు. సెగ్మెంట్‌లో పనిచేసే బృంధాలు, రోజు వారి నివేధికలు అందించాలని, అకౌంటింగ్ టీమ్ సహాయ వ్యయ పరిశీలకులు, రోజువారి వ్యయ నివేధికలు ఎన్నికల విభాగానికి అందించాలని ఆదేశించారు. చెక్ పోస్టులలో స్వాదీనం చేసుకున్న వస్తువుల వివరాలను, జడ్పీ సిఈఓ ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఎన్నికలకు నియమించిన ప్రత్యేక బృంధాలు సమర్థవంతంగా తమ విధులను నిర్వహించాలని, ఇప్పటికే అన్ని కమిటీలకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టామని, వివరించారు. సమస్యత్మక పోలింగ్ కేంద్రాలపై కట్టుదిట్టమైన నిఘా ఉంచామని, అలాగే సబ్ డివిజన్ పరిధిలో ఎన్నికల ప్రక్రియా ముగిసేంతవరకు పోలీస్ బందోబస్తును కల్పించనున్నట్లు పేర్కోన్నారు. అనంతరం ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత మాట్లాడుతూ..... జిల్లాలోని అన్ని మద్యం దుకాణాలలో క్రయవిక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు ఎన్నికల నేపథ్యంలో కల్తీ మద్యానికి తావువివ్వకుండా ఎప్పటికప్పుడు ప్రత్యేక బృంధాలతో పకడ్బందీగా తనిఖీలు నిర్వహిస్తామని, జిల్లాలోని అన్ని చెక్ పోస్టులలో నిరంతరం మద్యం రవాణపై నిఘాను పెంచామని **మిగతా 2లో...**

## మంత్రి జగదీష్‌రెడ్డి కాన్వాయిని తనిఖీ చేసిన పోలీసులు




**సూర్యాపేట నవంబర్ 03 మనం ప్రతినిధిః** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని హైటెక్ బస్టాండ్ సమీపంలో మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కన్వాయిని పోలీసులు తనిఖీ నిర్వహించారు. పోలీసుల వాహానాల తనిఖీ మంత్రి సహకరించారు. తనిఖీలలో సిఐ రాజశేఖర్, ఎస్సైలు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## తెలంగాణ రాష్టం దేశానికే దిక్సూచిగా నిలిచింది


- గుత్తా సుఖేందర్ రెడ్డి
- జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను గ్రహించి కేసీర్ ని గెలిపించుకోవాలి
- నా యకులు వ్యక్తిగత విమర్శలకు దిగి ప్రజల్లో చులకన కావొద్దు.



**చిట్యాల, నవంబర్ 03( మనం న్యూస్ ):** సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికి దిక్సూచిగా నిలిచిందని తెలంగాణ రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కొనసాగేందుకు కృషి జరిగిందని అన్నారు. చిట్యాల శివారులోని వ్యవసాయ క్షేత్రంలో మీడియాతో శు క్రవారం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రి కావాలన్నా, సంక్షేమ పథకాలు నిరంతరం కొనసాగాలన్నా బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపించుకోవాలని, జరిగిన అభివృద్ధిని ప్రజలు గ్రహించాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత పది సంవత్సరాలలో యాదాద్రి నిర్మాణం, థర్మల్ విద్యుత్ ప్లాంట్, ఇలా ఎవరూ చేయలేని పనులను కేసీఆర్ చేసి చూపించారు. పెద్ద ప్రాజెక్టు నిర్మాణం జరిగినప్పుడు సాంకేతిక లోపం జరగడం సహజమని, రాజకీయ లబ్ధి కోసం ఏది పడితే అది మాట్లాడడం మంచి పద్ధతి కాదని అన్నారు. రాజకీయ నాయకులు పార్టీ సిద్ధాంతాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం మానేసి వ్యక్తిగత దూషణలు, విమర్శలు సరికావని, ప్రజల్లో రాజకీయ వ్యవస్థపై చులకన భావం ఏర్పాడుతుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం తమిళనాడులో అన్ని రాజకీయ పక్షాలు ఏకం అవుతాయని అక్కడి నాయకులను చూసి తెలంగాణ రాజకీయ నాయకులు నేర్చుకోవాలని హితువు పలికారు. కాంగ్రెస్ లో పోటీ చేస్తున్న వారిలో ముఖ్యమంత్రులుగా చెప్పుకుంటున్న వారిలో దాదాపు 12 మంది దాకా ఉన్నారని, ఆ పార్టీ ఒక కలగూరగంప అని ఎద్దేవా చేశారు. నాయకులు వ్యక్తిగత విమర్శలకు దిగి ప్రజల్లో చులకన కావొద్దన్నారు.

## క్షేత్రస్థాయిలో ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా పాటించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జండగే హనుమంతు కొండిబా



**భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** క్షేత్రస్థాయిలో ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాడు సమావేశ మందిరంలో ఆయన నోడల్ అధికారులు, వివిధ టీముల అధికారులతో మాట్లాడుతూ నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనం దున క్షేత్రస్థాయిలో కోడ్ అమలు కోసం నిఘా వ్యవస్థ, ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వైలెన్స్ స్టాటిస్టికల్ తదితర బృందాలు పద్బందీగా విధులు నిర్వహించా లని, ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. వంద నిమిషాలలో ఫిర్యాదులు పరిష్కరించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన సి విజిల్ యాప్‌ను ప్రజలందరూ సద్వినియోగ చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. సువిధ యాప్ ద్వారా వచ్చిన దరఖాస్తులను సింగిల్ విండో పద్దతిలో సకాలంలో అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రశాంతంగా, సజావుగా ఎన్నికలు నిర్వహి ంచడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, నోడల్ అధికారులు, వివిధ టీముల సభ్యులు పాల్గొన్నారు.

c m y k

## బిఆర్ఎస్‌లో చేరిన బిజేపి మండల అధ్యక్షులు



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 01, మనం న్యూస్ :** మండల బిజేపి పార్టీకి చెందిన మండల అధ్యక్షులు జక్కలి విక్రమ్ యాదవ్ శుక్రవారం రాష్ట్ర బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో, మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో ఇచ్చిన హామిలతో పాటు ఇవ్వని హామిలను కూడా అమలు చేసి మునుగోడు నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఈ అభివృద్ధిని చూసే ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షులు అడెపు పరదేశి, రాసాల వెంకటేశ్, బిఆర్ఎస్‌వై మండల యువజన విభాగం అధ్యక్షులు ఆడెపు సురేష్ కుమార్, కొత్త వెంకటేశం, వంగూరి లింగస్వామి, నియోజక వర్గ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## కాంగ్రేస్ పార్టీలో చేరిన బిజేపి నాయకులు



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 01, మనం న్యూస్ :** మండలంలోని బిజేపి పార్టీకి చెందిన ఉప్పల వెంకటేశం, బద్దుల యాదగిరి యాదవ్, రేవనపల్లి గోపాల్, ఉప్పల నాగరాజు, ఇటికల అజయ్, సికిలమేట్ల సాయి, పెద్దగోని గిరిలు కాంగ్రేస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం తాజా మాజి ఎమ్మెల్యే కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి గెలుపుకోసం పని చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రేస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

## బిఆర్ఎస్ పార్టీకి రాజీనామ

**తుంగతుర్తి నవంబర్ 03 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కటికం వెంటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి బత్తుల ఉపేందర్ శుక్రవారం తన అనుచరులతో గులాబి పార్టీకి రాజీనామ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ... పార్టీలో కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల పార్టీని వీడుతున్నట్లు, ఎవరి ఒత్తిడిలేకుండా తన సొంత నిర్ణయంతో రాజీనామ చేశామని తెలిపారు. రాజీనామ చేసినవారిలో అక్కినేపల్లి రాములు, వీరబోయిన రాములు, లింగయ్య ఉన్నారు.

## పిల్లి రామరాజు తరుపున నామినేషన్ దాఖాలు చేసిన పిల్లి కృష్ణం రాజు

**నల్గొండ -నవంబర్ 3 (మనం న్యూస్ )** ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పిల్లి రామరాజు యాదవ్ తరఫున వారి సోదరుడైన పిల్లి కృష్ణంరాజు మొదటి రోజు నామినేషన్ దాఖాలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిల్లి కృష్ణంరాజు మాట్లాడుతూ నల్లగొండ నియోజకవర్గం లో సింహం పరిగెడుతుందని నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం మా అన్న రామరాజుకు ఉన్నాయని ధీమా వ్యక్తం చేశారు. మేము అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులతో రాజకీయాలలోకి రాలేదని మా కష్టార్జితాన్ని నమ్ముకొని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు సాగుతున్నామని ప్రజలు మా కష్టాన్ని గుర్తిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. డబ్బులు సంచులతో వస్తున్న వారిని నల్లగొండ నుండి తరిమివేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వారి వెంట నల్లగొండ జిల్లా జేఏసీ చైర్మన్ పందుల సైదులు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరంగి రాము బచ్చన గూడెం ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి జాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అడ్డు అదుపు లేని అక్రమ నిర్మాణాలు

(మొదటి పేజి తరువాయి)

భవనం పలుచోట్ల పగుళ్లు సైతం రావడం జరిగినది ప్రమాదాలు జరిగినప్పుడు హడావుడి చేసే అధికారులకు ఈ భవనం ప్రమాదకరంగా చెరువులో నిర్మిస్తున్నారని తెలియదా ఇప్పటికై ఉన్నతాధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి ప్రజలు కోరుతున్నారు.

**అక్రమానికి గురవుతున్న ఉద్యోగుల భవన స్థలం**

అంబేద్కర్ చౌరస్తా సమీపంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఎదురుగా ఉద్యోగుల భవనం కొరకు 20 సంవత్సరాల క్రితం 360 గజాలను కొనుగోలు చేయగా ప్రభుత్వ ఉద్యోగులు వివిధ ప్రాంతాలకు బదిలీపై వెళ్లడంతో ఆ స్థలం ఉద్యోగులు గత 15 సంవత్సరాల క్రితమే గ్రామపంచాయతీకి కానీ కొందరు అక్రమార్కులు ఈ స్థలాన్ని అక్రమం పట్టా చేసుకొని ఈ స్థలం తనదంటూ నిర్మాణాలు చేపడుతుంటే గత రెండు నెలల క్రితం కలెక్టర్ కి ఫిర్యాదు అనడంతో ఇదే విషయంలో పంచాయతీ కార్యదర్శుని సస్పెండ్ చేయడం జరిగినది అప్పట్లో కొద్ది రోజులు నిలిచినప్పటికీ తిరిగి మళ్ళీ యధావిధిగా కొనసాగిస్తూరు ఇదే విషయంలో ఓ మండలస్థాయి ప్రభుత్వ అధికారికి 3 లక్షల రూపాయలు ముట్టినట్లు



ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకుంటున్నారు మండలంలో రోజురోజుకు అక్రమాలు పెరిగిపోతున్న అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోకపోగా అక్రమార్కులకే పెద్దపీట వేస్తున్నారని విమర్శనాలు వెల్లువెత్తుతున్నాయి ఇకనైనా అధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న అక్రమాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**బీసీ కాలనీలో పేదలకు దక్కని ఇండ్ల ప్లాట్లు**

నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా గత 20 సంవత్సరాల క్రితం ప్రభుత్వం నిరుపేదలకు



ఇండ్లు నిర్మించి ఇవ్వడంతో పాటు కొంతమందికి ప్లాట్లను మంజూరు చేయడం జరిగింది. ఈ అప్పట్లో దయ్యాలు తిరుగుతున్న అన్న ప్రచారంతో ఆ ఇండ్లను ప్రజలు ఖాళీ చేయడంతో అవి శిథిల అవస్థకు చేరడంతో ఆ ప్లాట్ లలోకి సైతం అక్రమార్కులు ప్రవేశించి లబ్ధిదారులకు కాకుండా వారికి ఇష్టమొచ్చిన వారికి రోడ్డు సైడ్ ప్లాట్లను కేటాయిస్తూ ఇష్టం సారం పంచుకోవడంతో కొంతమంది లబ్ధిదారులు కలెక్టర్ ని ఆశ్రయించగా ఈ విషయం పై విచారణ జరిపించి వాస్తవమైన తేలడంతో వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించడంతో అప్పట్లో ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి వదిలేసిన పోలీస్ శాఖ అక్రమార్కులపై నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ఏ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయో ఇట్లే అర్థం చేసుకోవచ్చు ఇకనైనా ప్లాట్లను లబ్ధిదారులకు అందజేసి న్యాయం చేయాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు.

## బహుజనులకు న్యాయం జరగాలంటే బిఎస్పీ గెలవాలి

**సూర్యాపేట టౌన్ నవంబర్ 03 మనం న్యూస్:** పేద బడుగు బలహీనవర్గాలకు న్యాయం జరగాలంటే బహుజన సమాజ్‌వాది పార్టీ రాబోయే ఎన్నికల్లో విజయం సాధిస్తేనే బహుజనులకు న్యాయం జరుగుతుందని బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్‌హాలులో ఎస్పీ ఉపకులాల సమావేశానికి హజరై మాట్లాడు తూ.... బహుజనులంతా ఏకతాటిపైకి వచ్చి మన ఓటును మనమే వేసుకోవాలన్నారు. దళిత బిడ్డఅయిన ఆర్ఎస్ ప్రవీణ్‌కూమార్ పార్టీకి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని ఆ పార్టీ అభ్యర్థిగా తాను విజయం సాధిస్తే బడుగుల అభివృద్ధికి కృషి చేస్తానని, వార్డు మెంబర్ వ్యక్తి గెలువలేని వ్యక్తిని రెండు పర్యాయాలు ఓట్లు వేసిసూర్యాపేట ప్రజలు గెలిపించారని, న్యాయం చేయాల్సిన మంత్రి జగదీష్‌రెడ్డి తన స్వార్థాన్ని చూసుకున్నాడని అన్నారు. దొరల పిల్లలు ఇతర దేశాలలో చదువుతుంటే దళిత



బిడ్డలు వసతులేని సర్కార్ పాఠశాలలో విద్యనభ్యసించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బహుజనుల అభివృద్ధి కొరకు ప్రశ్నిస్తున్న తనను అహంకారంతో, అధికార దుర్వినియోగానికి పాల్పడి 70 పైగా కేసులు పెట్టినప్పటికి ధర్మం తన వైపు నిలిచిందని అన్నారు. అనంతరం నకిరెకంటి వెంకన్న సమక్షంలో పలువురు బిఎస్పీ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిక్షమయ్య, కౌన్సిలర్ నీలాబాయి లింగానాయక్, ఎంపిటిసి ఇందిరా, సర్పంచ్ మల్లయ్య, స్వామిగౌడ్, లలితా, సునిత, సరితా, సైదులు, నరేష్, నవిన్, తదితరులు పాల్గోన్నారు.

## కోట్లాది రూపాయాలతో అభివృద్ధి



ఓటర్లతో మాట్లాడుతున్న మంత్రి సతీమణి

**సూర్యాపేట టౌన్ నవంబర్ 03 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ పాలనలో అభివృద్ధి, సంక్షేమం కొరకు కోట్లాదిరూపాయాలు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ప్రభుత్వం నుండి తీసుకువచ్చి జిల్లాను అభివృద్ధి చేశారని మంత్రి సతీమణి సునీత జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11, 30, 10వ వార్డులలో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కేసిఆర్ బీమా, అన్నపూర్ణ పథకం, ఆసరా పెన్షన్ రూ. 5016, దివ్యాంగులకు రూ. 6వేలు, కేసిఆర్ ఆరోగ్య రక్షకు రూ. 15 లక్షలు, సౌభాగ్యలక్ష్మి రూ. 3వేలు, జీవన భృతి, గ్యాస్ సిలిండర్ రూ. 4వందలు, మహిళా సమాఖ్యలకు సొంత భవనాలు, వంటి పథకాలు అమలు చేయనున్నట్లు తెలిపారు. ముచ్చటగా సూర్యాపేటలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని, అందుకు ప్రజలనుండి వస్తున్న స్పందనే నిదర్శనమని అన్నారు.

## మొదటిరోజు మూడు నామినేషన్లు దాఖలు



**చండూరు-అక్టోబర్ 3 (మనం న్యూస్)** ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మొదటి రోజు ముగ్గురు స్వతంత్ర అభ్యర్థులు బేరి వెంకటేష్, మాధగోని వెంకటేశ్వ ర్లు, బుషిపాక వెంకటయ్య ఒక్కొక్క సెట్టు వేసి మునుగోడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో దామోదర రావుకు శుక్రవారం అందజేశారు.

## ప్రతి అంశం నిబంధనలకు లోబడి ఉండాలి

(మొదటి పేజి తరువాయి)

పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, జడ్పీ సీఈఓ సురేష్‌కూమార్, అధనపు కలెక్టర్ ప్రియాంక, నోడల్ అధికారులు సతీష్, డీఎస్పీ నాగభూషణం, ఎపిఆర్ఓ రమేష్‌కూమార్, సిపిఓ వెంకటేశ్వర్లు, డీఈ మల్లేశం, ఎల్‌డిఎం బాపూజీ, ఎక్సైజ్ సూపరిండెంట్ అనిత, డీఈఓ ఆశోక్, డీసిఓ శ్రీధర్, తదితరులు పాల్గోన్నారు.

**సోషల్ మిడీయాపై ప్రత్యేక నిఘా**

వివిధ దిన పత్రికలు, న్యూస్ చానెల్స్‌తోపాటు సోషల్ మిడీయాలలో ప్రసారమయ్యే పెయిడ్ న్యూస్, ఆర్టికల్స్‌ను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎస్ వెంకట్రావ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో ప్రింట్ ఎలక్ట్రానిక్, సోషల్ మిడీయాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రింట్ ఎలక్ట్రానిక్ సోషల్ మిడీయాలో ప్రచురితమయ్యే రాజకీయ నాయకుల వార్తల విషయంలో ఏ పార్టీ నాయకులను వ్యక్తిగతంగా కించపరిచే విధంగా వార్తలు ప్రచురించకూడదని, అంతేకాకుండా ఏ పార్టీని ప్రేరేపించే విధంగా ప్రసారాలు చేయకూడదని, ప్రతి రోజు దినపత్రికలు, న్యూస్ చానెళ్లలో ప్రచురితమయ్యే న్యూస్‌లను పర్యవేక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, పేర్కోన్నారు.

**వృద్ధులు వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ అవకాశం**

80 సంవత్సరాలు నిండిన వృద్ధులతో పాటు దివ్యాంగులకు వారు ఇంటి నుండే ఓటు వేసే విధంగా పోస్టల్ బ్యాలెట్‌ను ఎన్నికల మిషన్ అవకాశం కల్పించిందని 12డి ఫారమ్‌ను నింపి సంబంధిత ఆర్‌ఓకు ఈ నెల 8వ తేదీవరకు అందించాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ సూచించారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపుకు 8 మంది అధికారులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**నామినేషన్ ఎన్నికల ప్రక్రియను పరిశీలించిన విజయ్ నెట్కే**

సూర్యాపేట నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ఏర్పాట్లపై శుక్రవారం ఐఆర్ఎస్‌ఆర్వో కార్యాలయాన్ని నియోజకవర్గ వ్యయ పరిశీలకులు విజయ్ నెట్కే పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియాకు చేసిన ఏర్పాట్లు పెట్టిన రిజిస్ట్రర్లను పరిశీలించారు. దీంతోపాటుగా ఎన్నికల ఏర్పాట్లపై సూర్యాపేట ఆర్వో బ్రహ్మాచారితో చర్చించి పలు సూచనలు చేశారు. ఏలాంటి ఇబ్బందులు తెలత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగభూషణం, ఆత్మకూర్, చివ్వెంల, పెన్‌పహాడ్, సూర్యాపేట ఎమ్మార్వోలు శ్యామ్‌సుందర్‌రెడ్డి, కృష్ణయ్య, రంగారావు, మహింధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గోన్నారు.

# దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కేసీఆర్

**పెన్‌పహాడ్, నవంబర్03(మనం న్యూస్):** దళిత ముఖ్యమంత్రిని చేస్తా పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తానని మాయమాటలు చెప్పి మోసం చేసిన వ్యక్తి సంక్షేమ పథకాల పేర్లతో మళ్లీ మోసం చేయడనికి వస్తున్నాడని బీజేపీ సూర్యాపేట ఎమ్మెల్యే అభ్యర్థి సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం ప్రజా సంగ్రామ యాత్ర ఎన్నికల ప్రచారంలో భాగంఅ సింగరెడ్డిపాలెం, అనంతార, నారాయణగూడెం, నాగులపహాడ్, దోస పహాడ్, అనాజీపురం, పెన్‌పహాడ్ గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్రానికి అధర్మానికి మద్య జరుగుతున్న



ఎన్నికలన్నారు. జిల్లాలో నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత నేను తీసుకుంటాన్నానని ఒకసారి ఎమ్మెల్యే అయుధాన్ని నా చేతికి ఇవ్వాలని కోరారు. జిల్లాకు రైతు మార్గం తీసుకరావడానికి, జాతీయ రహదారిని అరులైన్‌లగా మార్చడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పించడానికి నాకు ఎమ్మెల్యే అనే ఆయుధం ఇవ్వాలని కోరారు. తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోకల రాములు, చెన్ను రమణారెడ్డి, కట్కూరి కార్తీక్‌రెడ్డి, కట్కూరి కపిల్‌రెడ్డి, గజ్జల వెంకట్‌రెడ్డి, మన్మదరెడ్డి, మామిడి సంధ్య, తూముల సాయి, వెంకటేష్, తాళ్లపల్లి మదు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఐకార్ పీహెచ్‌డి పరీక్షలో సత్తా చాటిన పెన్‌పహాడ్ మండల నాయకుడు

**పెన్‌పహాడ్, నవంబర్03(మనం న్యూస్):** వ్యవసాయ పరిశోధనా మండలి (ఐకార్) 2023 సంవత్సరానికి సంబంధించి పీహెచ్‌డి అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశ పరీక్షలో పెన్‌పహాడ్ మండల విద్యార్థి సత్తా చాటాడు. మాచరం గ్రామానికి చెందిన చిత్రం అరుణ్‌తేజ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కేటగిరిలో మొదటి స్థానం సాధించి ముందు వరుసలో నిలువగా జాతీయ స్థాయిలో 6వ ర్యాంకు సాధించి తన ప్రతిభ కనబరిచాడు. వివరాల్లో కెళ్తే పెన్‌పహాడ్ మండలం మాచారం గ్రామానికి చెందిన దిగువ మద్యతరగతి కుటుంబానికి చెందిన చిత్రం విశ్వనాథ్, ఉదయశ్రీ దంపతుల పెద్ద కుమారుడైన అరుణ్‌తేజ చిన్న వయసులోనే ప్రతిభను చూపడంతో గమనించిన తల్లిదండ్రులు కుమారుడిని చదువులో ప్రోత్సహించి కష్టపడి చదివించారు. తండ్రి న్యాయవాధి తల్లి అంగన్‌వాడీ టీచర్‌గా పనిచేస్తున్నా. పదో తరగతి వరకు నేరేడుచర్లలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ చదివిన వరుణ్‌తేజ ఇంటర్మీడియట్ హైదరాబాద్ చైతన్యపురిలోని శ్రీచైతన్య కళాశాలలో పూర్తి



చేశాడు. ఆనంతరం అగ్రికల్చర్ మీద అసక్తితో డిగ్రికి బదులుగా అగ్రికల్చర్ కళాశాలలో చేరేందుకు ప్రవేశ పరీక్ష రాసి అర్హత సాధించారు. దీంతో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవి ద్యాలయం పరిధిలోని కొత్తగూడెం భద్రాద్రి జిల్లాలోని అశ్వారావుపేటలోని వ్యవసాయ కళాశాలలో బీఎస్సీ కోర్సు తీసుకొని తన చదువును కొనసాగించాడు. అనంతరం ఎమ్మెస్సీ ఐకార్ పరీక్షలో జాతీయస్థాయిలో 17వర్యాంకు సాధించి ఇందిరాగాంధీ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాయ్‌పుర్‌లో పీజీ పూర్తి చేశాడు. ప్రస్తుతం ఐకార్ పీహెచ్‌డీ 2023 ప్రవేశ పరీక్షలో అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్ విభాగంలో జాతీయ స్థాయిలో 6వ ర్యాంకుతో తన ప్రతిభను చాటుకున్నాడు. భారతదేశంలోని అత్యున్నత విశ్వవిద్యాలయం భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఎఆర్ఐ) న్యూడిల్లీలో పీహెచ్‌డీ సీటు సాధించాడు. కుమారుడు ఇంతటి స్థాయికి ఎదగడం గర్వంగా ఉందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వ్యవసాయ శాస్త్రవేత్తగా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ద్యేయంగా పెట్టుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా అరుణ్‌తేజను స్నేహితులు, బంధువులు, పూర్వ పాఠశాల అధ్యాపక బృందం మండల వాసులు అభినందించారు.

## తుంగతుర్తి నియోజకర్గ ఎంసిపిఐయు అభ్యర్థిగా ఈదుల వీరపాపయ్య నామినేషన్ దాఖలు



**జాజిరెడ్డిగూడెం, నవంబర్03(మనం న్యూస్):** తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంసిపిఐయు మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నుండి జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లి గ్రామానికి చెందిన ఈదుల వీరపాపయ్య తన నామినేషన్ తుంగతుర్తి తహసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి మరియు అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డి అందజేశారు. ఈసందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం నుండి మొట్టమొదటి నామినేషన్ అందినట్లు తెలిపారు.

## నడిగూడెంలో వైన్‌షాప్ సీజ్




**నడిగూడెం, నవంబర్03(మనం న్యూస్):** మండల కేంద్రంలో గల సునీత వైన్‌పాపును సీజ్ చేసినట్లు కోదాడ ఎక్సైజ్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. మండేల కేంద్రంలోని సునీత వైన్‌షాపులో ఎక్సైజ్ అధికారులు గురువారం తనిఖీలు నిర్వహించగా ప్రగతి వైన్‌షాప్‌కు సంబంధించిన మద్యం సీసాలు సునీత వైన్‌షాపులో ఉన్నట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర వైన్‌షాపుకు సంబంధించిన 90 మద్యం సీసాలను సునీత వైన్‌పాప్ నందు నిల్వచేసి నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినందున సునిత వైన్‌షాపును సీజ్ చేసి నివేధికను ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. తనిఖీలో ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్‌నగర్‌లో బీజేపీ జెండా ఎగురవేస్తాం

### – బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా శ్రీలతరెడ్డి

**హుజూర్‌నగర్,నవంబర్3,మనంన్యూస్:** రాష్ట్ర నాయకత్వం బీజేపీ అభ్యర్థిగా ప్రకటించిన నేపథ్యంలో మండల పరిధిలోని గోపాలపురం గ్రామంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో బీజేపీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీలతరెడ్డి మాట్లాడుతూ.... రాష్ట్ర నాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేస్తామన్నారు. 10ఏళ్ళ బీఆర్ ఎస్ పార్టీ, అంతకుముందు కాంగ్రెస్ పార్టీ పాలనతో ప్రజలు విసుగు చెందారన్నారు. మహిళగా మీ



ముందుకు వచ్చానని నియోజకవర్గ ప్రజలు ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రధాని మోడీ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేస్తు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడానికి కృషి చేస్తామన్నారు. సుధీర్ఘకాలంగా పార్టీపని చేస్తూ తనకు టికెట్ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు బొబ్బా భాగ్యరెడ్డి, రాష్ట్ర నాయకులు గట్టు శ్రీకాంత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అంబళ్ళ నరేష్, జిల్లా అధికార ప్రతినిధి పత్తిపాటి విజయ్, వేముల శేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు గుండెబోయిన వీరబాబు, బాల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు ఇంటి రవి, మేకల నాగేశ్వర్‌రావు, అంజిరెడ్డి, కోటిరెడ్డి, విజయ్‌భాస్కర్, కీత శ్రీనులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్



**సూర్యాపేట టౌన్ నవంబర్ 03 మనం న్యూస్:** తెలంగాణ గిరిజన గురుకుల సంక్షేమ మహిళా డీగ్రీ కళాశాల సూర్యాపేట నందు సెంటర్ ఫర్ సెల్యూలర్ మాలిక్యూలర్ బయోలజీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు జెనెటిక్ హెల్త్‌పై అవగాహన కల్పించడం అభినందనీయమని అన్నారు. నేడు మొబైల్ సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం ఉంటుందని, ఇందులో ఆసక్తి కలిగిన విద్యార్థులు ఏవరైన పాల్గోనవచ్చునని పేర్కోన్నారు. ముఖ్య అథితులుగా డా. ఎన్ కళ్యాణ్ చక్రవర్తి, వైద్యులు, ప్రిన్సిపాల్ సుక్క సునీలా, వైస్ ప్రిన్సిపాల్ అనిత, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గోన్నారు.

## నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నక్క నరేష్



**హుజూర్‌నగర్,నవంబర్3,మనంన్యూస్:** హుజూర్‌నగర్ నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే-143 యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సీనియర్ జర్నలిస్టు నక్క నరేష్‌గౌడ్‌ను నియమిస్తూ శుక్రవారం 143 యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామళ్ళ క్రాంతికుమార్ చేతుల మీదుగా నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నక్క నరేష్ మాట్లాడుతూ.... యూనియన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు దుగ్గి ఉషశ్రీ, పట్టణ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ధూళిపాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వట్టికూటి మహేష్, గౌరవ సలహదారులు పండ్ల నాగరాజు, జెట్టి తేజస్, ప్రెస్‌క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి



**హుజూర్‌నగర్,నవంబర్3,మనంన్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ, ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పట్టణానికి చెందిన గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి నియమిస్తూ హుజూర్‌నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్ శుక్రవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.... పార్టీ సిద్ధాంతాలను పథకాలను విస్తృత్తంగా ప్రజలోకి తీసుకెళ్తానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్, పోతుల జ్ఞానయ్య, ముశం సత్యనారాయణ, ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలని కొనసాగిద్దాం



**గరిడేపల్లి,నవంబర్3,మనంన్యూస్ః** గడ్డిపల్లి సీపీఐఎంఎల్ న్యూ డెమోక్రసీ గ్రామకమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాల సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ మాట్లాడుతూ... భూమి భుక్తి విముక్తి కోసం ప్రజల పక్షాన నిలబడి పోరాడిన నాయకులు తమ అమరత్వాన్ని ప్రజల కోసం దారపోశారన్నారు. దోపిడీ లేని సమాజం కోసం సమసమాజ స్థాపన కోసం నిర్మించిన ప్రతిఘటన పోరాటాలను కొనసాగించాలని, దేశంలో జరుగుతున్న దోపిడీలకు ధర భూస్వాములకు వ్యతిరేఖంగా పోరాడి నరహంతక జనగం వెంగళరావు పాలనలో పోలీసు నూకల దాడుల్లో అమరులయ్యారన్నారు. నవంబర్ 1-9 వరకు అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలను కొనసాగిస్తూ వారందించిన విప్లవ రాజకీయాలను, సిద్ధంతాలను మునుముందుకు తీసుకుపోతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుకూలీ సంఘం నాయకులు చింతమల్ల అంజయ్య, కామల్ల సుందరయ్య, గంగారపు సైదమ్మ, పల్లెపంగు కళ్యాణి, అంజయ్య, సుజాత, నాగమ్మ, సైదమ్మ, భూలక్ష్మి, ధనమ్మగోపాల్ దాస్, విజయ, సంధ్య, సుశీల, లింగమ్మ, శ్రీను, లక్ష్మి, కనకమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు తెలంగాణ జనసమితి సంపూర్ణ మద్దతు



**హుజూర్‌నగర్,నవంబర్3,మనంన్యూస్ః** పట్టణంలోని టౌన్‌హాల్‌లో 7మండలాల తెలంగాణ జనసమితి శుక్రవారం ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో దొంతిరెడ్డి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... కేసీఆర్ 9సంవత్సరాల పాలనలో అనినీతి కుటుంబ నిరంకుశ విద్వేష పాలన చేస్తున్న బడతోడు దొంగలైన కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల అభ్యర్థులను ఓడించాలని తెలంగాణ జన సమితి నియోజకవర్గ కమిటీ తీర్మానించింది. కాళేశ్వరం ప్రాజెక్ట్ మిషన్ భగీరథ తదితర ప్రాజెక్టుల పేరిట కేసీఆర్ కుటుంబ అడ్డు అలుపులేని అవినీతికి పాల్పడిందన్నారు. ప్రజలు కోరుకున్న తెలంగాణ రాష్ట్రంలో విద్యా, వైద్యం నాశమైందని విద్య, వైద్య ఖర్చులతో ప్రజల సమస్త ఆస్తులు గుల్ల అయిపోతుంటే విద్య, వైద్యంలో కార్పొరేట్లు ప్రజలను దోచుకుంటున్నారన్నారు. మోడీ, కేసీఆర్‌లు దేశ, రాష్ట్ర ప్రజలను మోసగిస్తున్నారని తోడు దొంగలను ఓడించాలని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మాణించారు. ఈనెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జనసమితి పార్టీ నాయకులు ధీరావత్ చందునాయక్; గొంగిడి వెంకట్‌రెడ్డి, భూక్య మురళినాయక్, మండల అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి, పుష్ప, భిక్షంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ కమిటీ సభ్యుల నియామకం



**చిట్యాల, నవంబర్ 03(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ళవెల్ల ంల గ్రామంలో శుక్రవారం నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం ఆదేశాలమేరకు కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు సమావేశమై బూత్ కమిటీ సభ్యులను నియమిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.వి.హెచ్ ఫౌండేషన్ చైర్మన్ వడ్డేపల్లి శ్రీశైలం, జనగాం అంజయ్య గౌడ్, మరియు గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్

### -పోలేపల్లిరాంనగర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ లో చేరిక



**చింతపల్లి నవంబర్ 3(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాల తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని దేవరకొండ శాసనసభ్యులు రమవత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్, ఎర్ర మట్టి తండా గ్రామాలకు చెందిన 100 మంది కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శుక్రవారం దేవరకొండ క్యాంప్ కార్యాల యంలో ఎమ్మెల్యే సమక్షంలో గులాబీ గూటికి చేరారు. పార్టీలో చేరిన వారిలో నాయకులు పడకంటి రాజుగౌడ్, గడేల అంజయ్య,దేవెందర్, యాదయ్య చారి,బోడ్డుమల్లేష్,మోహన్,శివపడకంటి,మదు,శ్రీనాద్, వరప్రసాద్,సిద్దు,పరమెష్, కార్తిక్, బాలు కొదు దూటి, గిరి కార్తిక్,శ్రవణ్,వరికుప్పల శివ, బాణవత్ రాములు,బాణవత్ గోర్యి,బాణవత్ సూర్యి, బన్సిలాల్, బాణవత్ సిద్దు ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు లికొప్పుల రాములు గౌడ్, సుమన్ నాయక్, పడకంటి మల్లేష్,మోగుతాల దుర్గయ్య,మోగుతాల చంద్రయ్య,దండుగుల జంగయ్య, కిషన్ నాయక్, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలి

### – డీఎస్పీ ప్రకాష్



**హుజూర్‌నగర్,నవంబర్3,మనంన్యూస్ః** ఓటు హక్కు కలిగిన ప్రతిఒక్కరూ పోలింగ్ కేంద్రాల్లో ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రజలందరూ సహకరించాలని డీఎస్పీ ప్రకాష్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు చేసిన ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. హుజూర్‌నగర్ మండలంలో సమస్యాత్మక గ్రామాల్లో పోలీసు ప్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ రామలింగారెడ్డి, హుజూర్‌నగర్, నేరేడుచర్ల, పాలకీడు, గరిడేపల్లి, మఠంపల్లి, మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాల ఎస్ఐలు, పోలీసు సిబ్బంది ఐటీబీటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గొంగిడి సునీత గెలుపుతోనే ఆలేరు సస్యశ్యామలం



### -అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులవుతులై బీఆర్ఎస్‌లో చేరుతున్నార

### – డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి



**యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 (మనం న్యూస్)** అనునిత్యం ప్రజలతో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారాలను చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రుల వద్దకు వెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని ముచ్చటగా మూడవసారి గెలిపించుకునేందుకు ప్రజలు ముందుకు వస్తున్నారని డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు.యాదగిరిగుట్ట పట్టనలోని ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి నిలయంలో ఆలేరు పట్టణం,తుర్కపల్లి మండలం,యాదగిరిగుట్ట మండలం,బొమ్మలారామరం మండలం వివిధ మండలాల నుంచి కాంగ్రెస్స్ ,బిజెపి పార్టీ నుండి సుమారు 400మంది కార్యకర్తలు, నాయకులు BRS పార్టీ లో చేరినారు వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ మేనిఫెస్టో లోని పథకాలనే కాకుండా ప్రస్తుత పరిస్థితి అనువైనటువంటి పథకాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రతి గడపగడపకు ఒక సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నారని ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉన్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లో గొంగిడి సునీత ఎమ్మెల్యేగా గొంగిడి సునీత నాలుగువేల కోట్లతో ఆలేరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని ఈ అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బిజెపి నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఆలేరు బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బరిగ చంద్రశేఖర్ నంద మల్ల ప్రవీణ్ శివకుమార్ రాజశేఖర్ వెంకటేష్ చంద్రశేఖర్ రాజ్ కుమార్ టిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ శ్రీకాంత్ 11వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ ఉప్పలయ్య రామారావు గణేష్ బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పార్టీ సీనియర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నాయకుల ప్రచారం



**మునుగోడు నవంబర్ 03(మనం న్యూస్)** మునుగోడు మండలంలోని రావీగూడెం గ్రామంలో బీఅర్ఎస్ నాయకులు శుక్రవారం రోజున ఇంటింటా ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలిపారు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. ఎంపీపీ కర్నాటీ స్వామి యాదవ్, ఉప సర్పంచ్ గుర్రం అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు వరికప్పల హనుమంతు, వార్డు మెంబర్లు రెడ్డి మల్ రామ్ శంకర్, సంపంగి నరసింహ, రెడ్డిమల్ల వెంకటేష్,గుర్రం బిక్షం, శిరుసు మహేందర్, ఉడుత సత్తయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**త్రిపురారం నవంబరు 3 మనం న్యూస్:** మండలం, రాగడప గ్రామం నుండి సుమారు10 కాంగ్రెస్ కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై నేడు లినాగార్జునసాగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్‌లి సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.పార్టీలో చేరిన వారు ఉప్పరి జానయ్య, మొండి కత్తి ఉప్పలమ్మ, జిల్లా సైదమ్మ, పొట్టిపాక ఎల్లమ్మ, జొన్నలగడ్డ నాగరాజు, పొట్టపాక భిక్షం, జొన్నలగడ్డ కోటేష్, పొట్టిపాక సత్తమ్మ వీరితోపాటు పలువురు చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి,జిల్లా రైతుబంధు డైరెక్టర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, BRS గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షులు పోతపాక సైదులు, నిడమానూరు మార్కెట్ డైరెక్టర్ దైద రవి, గ్రామ రైతు సంఘం అధ్యక్షులు అనుముల శ్యాంసుందర్ రెడ్డి, BRS సీనియర్ నాయకులు బైరం కృష్ణ ,కలకొండ వెంకటేశ్వర్లు,జార్జి రవి, బైరం నవీన్, నాగయ్య, వెంకటేశ్వర్లు, బిక్షం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# 24 గంటల ఉచిత విద్యుత్ కావాలా
# మూడు గంటలు కావాలా విద్యుత్ కావాలా

**- కాంగ్రెసోళ్లు రైతుబంధు ఇవ్వొద్దంటున్నారు**
**-అవినీతి రహిత ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకున్న**
**-గొంగిడి సునీత మహేందర్ రెడ్డి**





**యాదగిరిగుట్ట , అక్టోబర్ 3 (మనం న్యూస్)** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్నా రని, కొందరు కాంగ్రెస్ నాయకులు మూడు గంటల విద్యుత్ ఇస్తామని అంటున్నారని 24 గంటల కరెంటు ఇచ్చే నాయకుడు కావాలా మూడు గంటల కరెంటు ఇచ్చే నాయకుడు కావాలా ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా యాదగిరిగుట్ట మండలం లోని మైలార్‌గూడెం, వంగపల్లి, చిన్న కందుకూరు, పెద్దకందుకూరు ,తాళ్ల గూడెం, బాహు పేట గ్రామాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎప్పటిలాగే రైతులకు రైతుబంధు డబ్బులు వేస్తుంటే కాంగ్రెస్ సొల్లు రైతుబంధు వేయొద్దని అంటున్నారని రైతులు ఆలోచించాలని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ యాదాద్రి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మాణం చేయడం ద్వారా రియల్ ఎస్టేట్ పెరిగి భూముల కు విలువ పెరిగిందని దీంతో యాదగిరిగుట్ట మండలమే కాకుండా చుట్టుపక్క మండలలో కూడా రియల్ ఎస్టేట్ పెరిగిందని, రైతుబంధు తో పాటు రియల్ ఎస్టేట్ పెరగడంతో రైతులు పాడుబడిన వ్యవసాయ భూములను చదును చేసి పంటలను పండిస్తున్నారని ఆలేరు సస్యశ్యామలం అవుతున్నదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టే రాష్ట్రంగా ఎదిగిందని అన్నారు. కోటీ ఎకరాల మాగానిగా తెలంగాణను తీర్చిదిద్దింది ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఆలేరులో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల కోసం పనిచేస్తున్న నని అన్నారు. ఈమధ్య రియల్ ఎస్టేట్ దందా చేసిన నాయకుడు తన గురించి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నాడని ప్రజలు గమనించాలని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే కాకుండా ప్రజలకు అవసరమైన ప్రజలను ఆర్థికంగా ఎదిగే అటువంటి పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని అన్నారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్ మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి ఎమ్మెల్యేగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించుకోవాలని అన్నారు. ఆలేరును సస్యశ్యామలం తోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి పరంగా ముందుకు తీసుకెళుతున్న ఘనత గొంగిడి సునీత కే దక్కుతుందని ప్రజలు విజ్ఞులని ఆలోచించి ఓట్లు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్రే వెంకటయ్య జెడ్పిటిసి తోటకూరి అనురాధ, మాజీ ఎంపీపీ గడ్డమీది స్వప్న, పిఎసిఎస్ చైర్మన్ రామిరెడ్డి కసావు శ్రీనివాస్, శ్రీశైలం, కొండల్ రెడ్డి,తాళ్లపల్లి నాగరాజు, ఆవుల సాయి, ఆరే యాదగిరి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరుమర్తి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిక



**చిట్యాల, నవంబర్ 03(మనంన్యూస్):** చిట్యాల పట్టణంలోని నాలుగో వార్డుకు చెందిన పలువురు శుక్రవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యసమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సుధాకుల అశోక్, పుట్ట మధు, షేక్ అబ్దుల్ తదితరులకు ఎమ్మెల్యే చిరుమర్తి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య యాదవ్, నాయకులు జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, చెరుకు బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

## ప్రచారాన్ని ప్రారంభిస్తూ అమ్మవారి గుడిలో పూజలు



**చిట్యాల, నవంబర్03 (మనం న్యూస్):** చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామిలు స్థానిక బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నకిరేకల్ ఎమ్మెల్యే అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం స్థానిక కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్నికల కరపత్రాలను ఆవిష్కరించి 2వ వార్డ్ అయూబ్ నగర్ లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, చిట్యాల పిఏసిఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు, పార్టీ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి జిట్ట చంద్రకాంత్, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, నాయకులు గుండెబోయిన సైదులు, గోధుమగడ్డ జలంధర్ రెడ్డి, జామాండ్ల శ్రీనివాస్ రెడ్డి, జగిని బిక్షం రెడ్డి, శీల సత్యనారాయణ, జయారపు శివ, రుద్రవరం యాదయ్య, దాసరి నరసింహ, మందడి జనార్దన్ రెడ్డి, కందాటి రమేష్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, ఎలిమినేటి రవీందర్ రెడ్డి, చిత్రగంటి ప్రవీణ్, చెరుకు సాయి, బాలకృష్ణ, కొల్లోజు శ్రీనివాస్, ముబిన్, సంత్ సింగ్ పాల్గొన్నారు.

## వైల్డ్ విస్డం క్విజ్‌లో ప్రతిభ చూపిన కోదాడ విద్యార్థులు



**కోదాడ,నవంబర్ 03 మనం న్యూస్:** వన్యప్రణుల సంరక్షణ ధ్యేయంగా ఏర్పడిన సంస్థ "వైల్డ్ విస్డం ఫండ్ ఫర్ నేచర్" ఇది అంతర్జాతీయ సంస్థ పాఠశాల స్థాయి విద్యార్థులకు వన్య ప్రాణులు మరియు పర్యావరణం గురించి అవగాహన కల్పించడం కోసం ప్రపంచ వ్యాపితంగా ఈ క్విజ్‌ను డబ్ల్యూడబ్ల్యూఎఫ్ సంస్థ నిర్వహిస్తుంది. దీనిలో భాగంగా ఈ రోజు హిమాయత్ నగర్ నందలి ఆక్స్ ఫర్డ్ పాఠశాల ఆడిటోరియం హైదరాబాద్ నందు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల స్థాయి ఫైనల్ క్విజ్ ను నిర్వహించారు. దీనికి (37) పాఠశాలలు హాజరయ్యాయి.ప్రముఖ క్విజ్ మాస్టర్ శ్రీరాం రెడ్డి ఈ క్విజ్‌ను నిర్వహించారు. కోదాడ తేజ విద్యాలయ విద్యార్థులు సిరికొండ జీవన్ చందు (9th) & శాశ్వత్ చౌదరి (7th) ప్రతిభ కనబరిచి నాల్గవ స్థానం సాధించారు. వీరికి డబ్ల్యూడబ్ల్యూఎఫ్ హైదరాబాద్ శాఖ వైస్ ఛైర్మన్ ప్రార్థన సర్టిఫికెట్ మరియు బహుమతులను అందించడం జరిగింది. ప్రిన్సిపల్ రమాసోమిరెడ్డి విద్యార్థులను అభినందించారు.

## బాధిత కుటుంబానికి గుత్తా అమిత్ రెడ్డి పరామర్శ



**చిట్యాల, నవంబర్ 03 (మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన డాక్టర్ దూదిమెట్ల మహేష్ యాదవ్, ఓయూ జేఏసీ ఉద్యమ నాయకుడు, బీఆర్ఎస్వీ నాయకుడు దూదిమెట్ల శివకుమార్ ను గుత్తా మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల వారి తండ్రి రమేష్ యాదవ్ గుండెపోటుతో మరణించగా శుక్రవారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. సీనియర్ జర్నలిస్ట్ కప్పల వెంకట్, చింతల సుధాకర్ రెడ్డి, బద్దం గోవర్ధన్ రెడ్డి, జూలకంటి రాజశేఖర్ ఆయనతో ఉన్నారు.

# నాంపల్లి మండలంలో టిడిపి ముఖ్య నాయకుల సమావేశం



**మనం న్యూస్ నాంపల్లి:** కెసిఆర్ ప్రభుత్వానికి ప్రజలు తీవ్ర వ్యతిరేకతో ఉన్నారని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుగోడు నియోజకవర్గ ఇంచార్జి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. నాంపల్లి మండల కేంద్రములో టీడీపీ మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయడం లో బిఆర్ఎస్ ప్రభుత్వం విపులమైందన్నారు.. లక్ష రూపాయల పంట రుణమాఫీ చేస్తానని చెప్పి రైతులను మోసం చేసిందని విమర్శించారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు. నిరుద్యోగ భృతి. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇలాంటి ప్రధానమైన హామీలు అమలుకు నోచుకోలేదనీ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో ఈ ప్రాంత ప్రజలకు మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. డిండి ఎత్తిపోతల పథకం లోని కృష్ణరాయన్ పెల్లి . చర్లగూడెం ప్రాజెక్టు పూర్తి చేయడంలో.. భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విపలమైందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అంశంపై పార్టీ ఆదిష్టాన నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని కోరారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ కేసులో ఇరికించడానికి ప్రత్యక్షంగా పరోక్షంగా పాల్గొన్న పార్టీలకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. మండల పార్టీ అధ్యక్షురాలు మొగుధ ల పార్వతమ్మ. అధ్యక్షతన జరిగిన ఈ సమా వేశంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కేన అప్పారావు. అధికార ప్రతినిధి ఎండి షరీఫ్.. మాజీ మండల పార్టీ అధ్యక్షులు పెద్దిరెడ్డి శేశారెడ్డి.మండల పార్టీ ప్రధాన కార్య దర్శి మంగి మహేష్. నాయకులు మాజీ సర్పంచ్ చెన్నోజు భీష్మాచారి. పోలేపల్లి ప్రకా ష్. దానబోయిన నరేష్. రాములు. గరీబ్. ఎదుల రాములు. చిర్రా యాదయ్య. భాస్కర్ తిరుమలేష్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన ఎలికట్టె పాల సంఘం చైర్మన్



**చిట్యాల,నవంబర్ 03(మనంన్యూస్):** చిట్యాల మండలం ఎలికట్టె గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామంలోని పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ గుత్తా యాదగిరిరెడ్డి శుక్రవారం నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు ఇప్పె గోపాల్, ఉయ్యాల సుమంత్, పుట్ట సంజీవ, ఉయ్యాల నవీన్, సోమనబోయిన విఘ్నేశ్, సుక్క శివాజీ తదితరులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.

## స్వతంత్ర అభ్యర్థి మొదటి నామినేషన్ దాఖలు



**మనం ,నిడమనూరు:** నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గ మొదటగా నామినేషన్ స్వతంత్ర అభ్యర్థిగా గాదే సైదిరెడ్డి శుక్రవారం దాఖలు వేశారు ఇతని స్వగ్రామం అనుముల తండ్రి వెంకట్ రెడ్డి గా నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జె శ్రీనివాస్ తెలిపారు.

## పలుగుతండకి 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరిక



**త్రిపురారం నవంబర్ 3 మనం న్యూస్:** నాగార్జునసాగర్ నియోజకవర్గంలి త్రిపురారం మండలం పలుగుతండాకి చెందిన గ్రామ నాయకులు పానుగోత్ అమర్ సింగ్ ,లక్షకుడు ,అట్టయ్య ,పాతులోతు శ్రీను ,పి రమేశ్ ,పి శ్రీను ,యం పకీరా,యం నరేష్ ,పానుగోత్ బాలు ,పి నరేష్ 10 కుటుంబాలు ఈరోజు మండల రైతు సంఘం సమితి అధ్యక్షులు అనుముల అనంతరెడ్డి ఆధ్వర్యం లో త్రిపురారం పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రివర్యులు కుందూరు జానారెడ్డి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చిరెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ ధనవత్ ధనసింగ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి జానయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవి,టౌన్ ప్రెసిడెంట్ అనుముల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ పి బి శ్రీనివాస్ ,మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చిలుముల శ్రీను,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్ ,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పి బి రవి,మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ,సింగం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్, ట్రైకా చైర్మన్ రామచంద్రనాయక్



**త్రిపురారం నవంబర్ 3 మనం న్యూస్:** బొర్రాయపాలెం గ్రామానికి చెందిన కత్తి ఎల్లయ్య అనారోగ్యంతో మరణించడం వలన వారి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నోముల భగత్ కుమార్, ఎన్నికల ఇన్చార్జ్ ట్రైకాచైర్మన్ రాంచంద్రనాయక్ ఈ కార్యక్రమం లో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి, బొర్రాయపాలెం స్థానిక సర్పంచ్ కలకొండ సైదయ్య వెంకటమ్మ, pacs చైర్మన్ జై రాం నాయక్,అప్పలమ్మ గూడెం సర్పంచ్ సుశీల నాయక్, జిల్లా రైతుబంధు డైరెక్టర్ అనుముల శ్రీనివాసరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, BRS పార్టీ మండల యూత్ అధ్యక్షులు కాంతారావు,నిడమానూరు మార్కెట్ డైరెక్టర్ దైద రవి, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగిలి శ్రీనివాస్, BRS నాయకులు బైరం కృష్ణ, కలకొండ వెంకటేశ్వర్లు, రాయనబోయిన వెంకన్న,బిట్టు నరసయ్య,శ్యాంసుందర్ రెడ్డి, కుటుంబసభ్యులు వెంకటేశ్వర్లు, భాస్కర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా జైవీర్ రెడ్డిని కలిసిన గాజుల శ్రీనివాస్

**దామరచర్ల నవంబర్ 03 (మనం న్యూస్):** ఈరోజు నాగార్జున సాగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు జైవీర్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసిన మండల పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ , ఎస్సీ సెల్ జిల్లా నాయకులు తాళ్లపల్లివిజయ్, మైనార్టీ సెల్ నాయకుడు ఖాదర్ పాల్గొన్నారు.



# పొత్తుల వ్యవహారంలో కాంగ్రెస్‌కు క్లారిటీ లేదు..!

**– సీపీఎం, సీపీఐ కలిసి 40 స్థానాల్లో పోటీ..!**

**–ప్రజా సమస్యలపై పోరాడే వామపక్ష అభ్యర్థులను అసెంబ్లీకి పంపాలి..!**

**– బీజేపీ, బీఆర్ ఎస్ పార్టీలను ఓడించాలి..!**

**–సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు**





**మిర్యాలగూడ నవంబర్ 03 (మనం న్యూస్) :** రాష్ట్రంలో బీఆర్ఎస్, దేశంలో బీజేపీని ఓడించే లక్ష్యం తో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తో పొత్తుకు సిద్ధమయ్యామనీ అయితే కాంగ్రెస్ పార్టీ సీట్ల సర్దుబాటు, ఎన్నికల్లో ఆ పార్టీలను ఎలా ఓడించాలన్న విషయమై కాంగ్రెస్ పార్టీకి క్లారిటీ లేదని వారితో పొత్తు లేకుండానే సీపీఐ, సీపీఎం కలిసి 40 స్థానాల్లో పోటీ చేయనున్నాయని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడలోని టివిఎన్ఆర్ గార్డెన్ లో సీపీఎం జిల్లా విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సీట్ల వ్యవహారంలో కాంగ్రెస్ పార్టీ జాప్యం కారణంగా వామపక్షాలు ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలిపారు. ఇండియా కూటమిలో ఉండి మతోన్మాద, అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించాలని ప్రజా ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఎన్నికల్లో కలిసి రావాలని కాంగ్రెస్ పార్టీ తమతో సంప్రదింపులు జరిపిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు ఒప్పుకున్న రెండు సీట్లు కూడా ఇవ్వకుండా జాప్యం చేయడంతో ఒంటరిగా పోటీ చేసేందుకు రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. పొత్తు కాకుండా చేసిన కాంగ్రెస్ పార్టీదే బాధ్యతన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఇష్టం లేదన్నారు. కొందరు కమ్యూనిస్టు పార్టీలపై అవమానకరంగా మాట్లాడుతున్నారని అలా మాట్లాడితే భవిష్యత్తులో ఊరుకోబోమని హెచ్చరించారు. పూటకో పార్టీలు మారుతూ నిలకడ లేని వాగ్దానాలు చేసే నాయకులకు కమ్యూనిస్టు పార్టీలను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. కాంగ్రెస్ నాన్చుడి ధోరణి వలన ఒంటరిగా పోటీ చేసేందుకు నిర్ణయించామన్నారు ఇప్పటికే 17 స్థానాలను గుర్తించామన్నారు. ఇంకా మూడు స్థానాల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. సిపిఐ పార్టీ కూడా కలిసి వస్తుందని ఆశిస్తున్నామని ఇరు పార్టీలు కలిసి రాష్ట్రంలో సుమారు 40 పోటీ చేస్తాయన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసే వామపక్ష అభ్యర్థులను అసెంబ్లీకి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, సూర్యాపేట జిల్లా కార్యదర్శులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, లక్ష్మీనారాయణ, పాలడుగు నాగార్జున, ప్రభావతి, కందాల ప్రమీల, మహమ్మద్ హష%శీ%, డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్ చంద్ర, రవి నాయక్, భవాండ్ల పాండు, రాగిరెడ్డి మంగారెడ్డి, తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, వినోద్ నాయక్, ఎండి అంజద్, గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పొంగి పొర్లుతున్న వైతరణి నది

**నాగార్జునసాగర్ అక్టోబర్ 3 మనం న్యూస్:** నందికొండ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డ్ ఐదో వార్డు కలిసే స్థలం సుందర్ రెడ్డి ఇంటి మూల మలుపు వద్ద గత కొంతకాలంగా ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా ప్రవహిస్తున్నటువంటి డ్రైనేజ్ మ్యాన్ హోల్ చుట్టుపక్కల ప్రజలను ఇబ్బందికి గురి చేస్తుంది. డెంగ్యూ మలేరియా విజృంభించి కమలా నెహ్రూ ఏరియా దవఖానాలో మంచాలు లేకుండా కింద పడుకుంటున్న రోగులు ఇటువంటి తరుణంలో రోడ్డు పక్కన పొంగిపొర్లుతున్న డ్రైనేజీ వ్యవస్థ పట్టించుకునే నాథుడే లేడు. మున్సిపాలిటీ వారికి వార్డు కౌన్సిలర్లకు ఎంతమందికి మొరపెట్టుకున్నా పట్టించుకునే పరిస్థితి లేదు. ఇటువంటి పరిస్థితి తక్షణమే అధికారులు స్పందించి మాన్ హోల్ బాగు చేయించగలరని వార్డు సభ్యులు కోరుతున్నారు



## గోపగోని రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన వేముల వీరేశం



**చిట్యాల, నవంబర్03(మనం న్యూస్ ):** చిట్యాల మండలం గుండ్రాపల్లి గ్రామానికి చెందిన గోపగోని నర్సింహ మాతృమూర్తి గోపగోని రాములమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగ వారి దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం. చిట్యాల మండలం ఏపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద కార్యక్రమంలో పాల్గొన్న నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో గుడిపాటి లక్ష్మీ నరసింహ, కాటం వెంక టేష్, బట్టు ఐలేష్, అద్దెల లింగారెడ్డి, తాళ్లవల్లంల గ్రామ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

## పల్లెల సమగ్ర అభివృద్ధికి బీఆర్ఎస్‌ను మళ్లీ గెలిపించాలి..!

**– బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు**





**మిర్యాలగూడ నవంబర్ 03 (మనం న్యూస్) :** గత ప్రభుత్వాల హయాంలో అభివృద్ధికి నోచుకోని మారుమూల పల్లెలు, తండాలతో పాటు అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి పల్లెల రూపు రేఖలు మారుస్తున్న బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచిన తనకు ఓటు వేసి గెలిపించి పల్లెల సమగ్ర అభివృద్ధి కొనసాగేల చూడాలని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు అన్నారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ మండలంలోని లోని వాటర్ ట్యాంక్ తండ, భాగ్య తండ, చిల్లాపురం, కుంటకింది తండ, ఐలాపురం, కుర్యాతండ, టీక్యా తండ, జంకు తండ, వెంకటాద్రిపాలెం, శ్రీనివాసనగర్, దుబ్బతండాల్లో ప్రగతియాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వైట్ రేషన్ కార్డుదారులందరికీ అన్నపూర్ణ పథకం పేరిట సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఆసరా పెన్షన్, రైతు బంధు స్కీం ల లబ్ధిని దశలవారీగా పెంపుదల చేస్తామన్నారు. శ్రీనివాసనగర్ గ్రామ పంచాయితీ రాష్ట్రస్థాయి లోనే గాక దేశంలోనే ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి తనను మూడోసారి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షులు నూకల సరళ హనుమంతరెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనావత్ చిట్టిబాబు నాయక్, సర్పంచులు వెంకటరమణ చౌదరి, అశోక్ రెడ్డి, రామచంద్ నాయక్, శంకర్ నాయక్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## జన ప్రభంజనంలో దూసుకెళ్తున్న జానారెడ్డి



**త్రిపురారం నవంబర్ 3 మనం న్యూస్:** సాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జై వీర్ రెడ్డిలి లిటిఆర్ఎస్/ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే దివంగత నేత గుండెబోయిన రామ్మూర్తి యాదవ్ తనయుడు గుండెబోయిన నగేష్ యాదవ్, ఎంపీటీసీ అంబటి రాము,లిలివార్డ్ మెంబర్ అంబటి సైదులు, జానపాటి రామ కృష్ణ, మాజీ టిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అంబటి అంజయ్య , టీఆర్ఎస్ సీనియరు నాయకులు అంబటి శ్రీను వారితో పాటు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు 300 కుటుంబాలు ప్రజానీకం కాంగ్రెస్ పార్టీలో చేరిన్నారు. జానా రెడ్డి ,జై వీర్ రెడ్డి అడుగులో అడుగేస్తాం భారీ మెజార్టీతో గెలిపిస్తాం.. ఈరోజు త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి గ్రామంలో లిమండల పార్టీ అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన చేరికల కార్యక్రమానికి అడపడుచూలు కోలాటాల ప్రదర్శనతో మహిళామణులు హారతులు పడుతూ అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు లిమాజీ మంత్రివర్యులు కుందూరు జానా రెడ్డికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికిన్నారు.

# సాగర్ జలాశయంలో చేప పిల్లల పంపిణిలో అవకతవకలు

**నాగార్జునసాగర్ అక్టోబర్ 3 మనం న్యూస్:** నాగార్జునసాగర్ జలాశయంలో ఉచిత చేప పిల్లల పంపిణీ శుక్రవారం దయ్యాల గండి పుష్కర ఘాట్ వద్ద నల్లగొండ జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సుమారు 27 లక్షల నాసిరకం చేప పిల్లలను రిజర్వాయర్లో విడుదల చేశారు ఇందులో 10లక్షల బొచ్చె 80 వేల రవ్వ, 13 లక్షల 50 వేలు మోసు,2లక్షల70,వేలు ఇతర చేపపిల్లలను జలాశయంలో పంపిణీ చేశారు అయితే ఈ చేప పిల్లలు చాలావరకు నాసిరకంగానూ, మృతి చెందినవి అత్యల్ప సంఖ్యలో ఉండటంతో వాటిని అలాగే జలాశయంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కారే రమణ సంఘ సభ్యులతో కలిసి చేప పిల్లలను జలాశయంలో విడుదల చేశారు మరి ఈ విధంగా నాసిరకమైన మృతి చెందిన నింపాల్సిన వారు ఈ విధంగా నాసిరకం మృతి చెందిన చాప పిల్లలను విడుదల చేయడం ద్వారా అవి మత్య కారులకు ఏ విధంగా ఉపయోగపడతాయో వేచి చూడాలి. ఒక పక్క ప్రభుత్వం సకాలంలో మేలు రకం చేప పిల్లలను పంపిణీ చేయమని చెబుతుంటే మరి వీరు ఈ విధంగా నాశరకం చాప పిల్లలను పంపిణీ చేయడం ఎంతవరకు సబబు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మికులు అధ్యక్షులు కారే రమణ కార్యదర్శి కందాల తాతారావు ఉపాధ్యక్షులు మైలపల్లి వెంకటేష్ మెంబర్స్ విజయ్ పుష్పాటి శివ ఏసు లక్ష్మి నాగరాజు అప్పారావు దేవుడు సత్యారావు నూకరాజు, బంగారి,ముసలయ్య,అప్పలరాజు తాతారావు తదితరులు పాల్గొన్నారు



చాప పిల్లలను జలాశయంలో విడుదల చేయటం ద్వారా అవి ఎంతవరకు ఫలితాన్ని ఇస్తాయో మత్స్యకారులకు ఏ విధంగా ఉపయోగపడతాయో తెలియదు. మత్స్య కారుల జీవితాల్లో వెలుగులు

# నల్లమోతు భాస్కరన్నని గెలిపిద్దాం

**దామరచర్ల నవంబర్ 03 (మనం న్యూస్ ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామాలలో చెరువుల దుస్థితి... నాడు :- 2014 ముందు చెరువుల కింద సేద్యానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వర్షాలు వచ్చినప్పుడు వరద ప్రవాహంతో పంట పొలాలు కొట్టుకుపోయి నీరు నిలువ ఉండేది కాదు. చెరువు కాలువలపై చెరువు కట్టలు తరచుగా గండ్లు పడుతుండేవి. చెరువుల్లో వర్షపు నీరు నిలువ ఉండేది కాదు. చెరువుల్లో నీటి నిలువ సామర్థ్యం లేకపోవడంతో వానాకాలం అనంతరం కొన్ని రోజులకు మాత్రమే సాగునీరు అందేది. పశువులకు, వన్య ప్రాణులకు తాగునీరు సమస్య ఉండేది. చెరువుల మరమ్మత్తులు కూడా ఏళ్ల తరబడి సాగేవి. ఇలా సమస్యలతో చెరువు నీటితో సేద్యానికి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉండేది...తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత... మిషన్ కాకతీయ- చెరు వుల పునరుద్ధరణ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు గారి నాయకత్వంలో నియోజక వర్గంలో జరిగిన చెరువుల అభివృద్ధి... నేడు:- మిషన్ కాకతీయ పథకం ద్వారా చెరువుల పునరుద్ధరణ, పూడికతీత,చెరువు కట్టల ఆధునీకరణ పనులు చేపట్టడం జరిగింది. నియోజకవర్గంలో 4 దశలలో 68 కోట్ల 20 లక్షల 38 వేల రూపాయలతో 117 చెరువులను బలోపేతం చేయడం జరిగింది. మిషన్ కాకతీయ ముందు నియోజకవర్గ పరిధిలోని నీటి నిలువ సామర్థ్యం 980.65 mcftగా ఉండేది. మిషన్ కాకతీయ పథకంతో చెరువుల నీటి నిలువ సామర్థ్యం 1539 mcftగా పెరిగి 909.14 ఎకరాలకు సాగునీరు అందుతుంది. చెరువులో బలోపేతంతో బోరు బావుల కింద సాగు విస్తీర్ణం పెరిగి దిగుబడి బాగా పెరిగింది. చెరువుల బలోపేతం జరిగి భూగర్భ జలమట్టం 13.30 మీటర్ల కింద నుండి 5.81లకు పైకి పెరిగింది. అంతేకాక గ్రామీణ ప్రాంత రూపురేఖలు పూర్తిగా మారిపోతున్నాయి... 2014 తర్వాత మిర్యాలగూడ నియోజకవర్గంలో శాసన సభ్యులు భాస్కరరావు గారి ఆధ్వర్యంలో జరిగిన చెరువుల పునరుద్దరణ కార్యక్రమం.... మీ నల్లమోతు భాస్కరరావు.

## యాదగిరిగుట్టలో కోర్టును ఏర్పాటు చేయాలి



**యాదగిరిగుట్ట నవంబర్ 3 (మనం న్యూస్)** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టలో కోర్టును ఏర్పాటు చేయాలని హైకోర్టు జస్టిస్ ఇ వి వేణుగోపాల్ ను భువనగిరి జిల్లా ఫోర్ట్ ఫోలియో జడ్జ్ లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.అనంతరం జస్టిస్ భీమపాక నగేష్ , హైకోర్టు జిపిఎస్ కొమ్ము ప్రవీణ్, ఏజీపీలు ఎ సైదులు, ఎం విష్ణు,కే దేవేందర్లను భువనగిరి జిల్లా పోర్టు పోలియో జడ్జీలు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లాకు ఎస్సీ ఎస్టీ జిల్లా కోర్టు, ఫ్యామిలీ కోర్టు, మెడిటేషన్ సెంటర్ ను త్వరగా మంజూరు చేయాలని కోరటం జరిగినది. భువనగిరి జిల్లా బర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగారం అంజయ్య, సీనియర్ అడ్వకేట్ గుడ్ల స్వామీ, రాజిరెడ్డి, సూదగాని శ్రీహరి పాల్గొన్నారు.

## విశ్వరూప మహా సభను విజయవంతం చేయండి




**అడవిదేవులపల్లి, నవంబర్ 03, (మనం న్యూస్ ):** మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా సభను విజయవంతం చేయాలని అడవిదేవులపల్లి మండల యమ్మార్పియస్ అధ్యక్షులు కలకొండ హరీష్ మాదిగ అన్నారు. నవంబర్ 05న మిర్యాల గూడలో జరిగే MRPS, MSP అనుబంధ సంఘాల నియోజక వర్గ స్థాయిలో మాదిగ ల విశ్వరూప సన్నాహక సదస్సును జయ ప్రదం చేయాలని కోరుతూ మండల కేంద్ర లో శుక్రవారం నాడు కరపత్రాలను ఆవిష్కర ణ చేసినారు. ఈ సందర్భంగామండల యమ్మార్పియస్ అధ్యక్షులు కలకొండ హరీష్ మాదిగ మాట్లాడుతూ మండలంలో ప్రతి మాదిగ ఇంటి ఇంటికి తిరిగి కరపత్రాలను అందజేసి నవంబర్ 05న జరిగే నియోజక వర్గ సదస్సు ను జయప్రదం చేయాలని కోరినారు.ఎస్. సి రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లును నవంబర్లో జరిగే శీతాకాల పార్లమె ంట్ సమావేశాల్లోనే చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నవంబర్ 11 న హైదరా బాద్ పరేడ్ గ్రౌండ్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా సభ విజయవంత చేయడానికై వేలాది గా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని కోరి నారు. ఈ కార్యక్రమంలో కలకొండ మహే ష్ మాదిగ, కొత్ర వెంకటేశ్వర రావుమాదిగ, కొత్ర గోవర్ధన్ మాదిగ, కలకొండ గోవర్ధన్ మాదిగ, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## విజయవంతంగా నామినేషన్ వేసిన దీవెన ఫౌండేషన్ చైర్మన్ బుష్పాక పాక వెంకటయ్య




**మనం న్యూస్ నాంపల్లి** నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామానికి చెందిన బుష్పాక వెంకటయ్య ఈరోజు ఇండిపెండెంట్గా నామినేషన్ ఇవ్వడం జరిగింది తను తెలిపిన వివరాలు మునుగోడు నియోజకవర్గంలో పేదరికం లేకుండా చేస్తాను నన్ను నమ్మి మీరు గెలిపిస్తే పేదలకు నిరుద్యోగులకు కన్నీరుకు ముందే నేను మీకు ఉంటా ఏ కష్టం లేకుండా చూసుకుంటా అని తెలిపారు ప్రజలు మద్యానికి డబ్బుకు వ్యామోహానికి లొంగిపోకండి ఓటు మీకు హక్కు దాన్ని దుర్వినియోగం చేసుకోవద్దని తెలిపారు ప్రజలు నిజాయితీగా నన్ను గెలిపించండి మీకు పేదరికనే మీ దరికి కూడా చేరనివ్వను బుష్పాక వెంకటయ్య తెలిపారు అతను రాజకీయంలోకి రాకముందుకే దీవెన ఫౌండేషన్ బుష్పాక వెంకటయ్య ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు ప్రతి ఒక్క కుటుంబాన్ని తన సొంత ఖర్చుతో ఆదుకున్నారు ఈరోజు ప్రజల కోసం తన ఎమ్మెల్యేగా గెలిస్తే ఎల్లప్పుడూ మీ నీకు సేవ చేస్తూ ఉంటాడు దీన్ని మీరు గుర్తించండి అతను రాజకీయాల్లోకి రాకముందుకే ఇన్నిసేవకురా కార్యక్రమాలు చేస్తే వస్తే ఎంత చేస్తాడో ఆలోచించి ఓటు వేయండి.

## దుర్గంపూడికి సన్మానం







**దామరచర్ల నవంబర్ 03 (మనం న్యూస్ ):** ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసీసీఎంఎస్ చైర్మన్‌లి గా ఎన్నికైన గా"శ్రీ దుర్గే పూడి నారాయణ రెడ్డి అన్న గారిని సన్మానించి, ఫోటో బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దామరచర్ల సోషల్ మీడియా మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ గారు, సామ్య తండా సర్పంచ్ సైదా నాయక్ గారు, గ్రామ యూత్ అధ్యక్షుడు అఖిల్ నాయక్ గారు, గ్రామ వార్డు సభ్యులు రాంబాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 5వ తేదీన మహాసభ సన్నాహక సదస్సు..!



**మిర్యాలగూడ నవంబర్ 03 (మనం న్యూస్):** హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ మైదానంలో ఈ నెల 11 న జరిగే మాదిగల విశ్వరూప మహాసభను విజయంతం చేసే నిమిత్తం ఈనెల 5న మిర్యాలగూడ మండల ఎమ్మార్పీఎస్, ఎంఈ ఎఫ్ అనుబంధ సంఘాల నియోజకవర్గ సన్నాహక సదస్సు ను ఏర్పాటు చేశామని ఈ సదస్సుకు పెద్ద ఎత్తున తరలి రావాలని ఎంఎస్పీ మిర్యాలగూడ నియోజకవర్గ ఇంచార్జ్ మచ్చ కొండలు, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సంద్రాల నాగరాజు కోరారు. మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం మిర్యాలగూడ మండలం వెంకటాద్రిపాలెం, తుంగపాడు గ్రామాల్లో కరపత్రాలను పంపిణీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్ సి రిజర్వేషన్లు వర్గీకరణ బిల్లును ఈ నెలలో జరిగే శీతాకాల పార్లమెంట్ మీటింగ్ లో చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ పరేడ్ గ్రౌండ్ లో చేపట్టే మహాసభకు ముఖ్య అతిథిగా భారత ప్రధాని నరేంద్ర మోడీ రానున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ తలపెట్టిన మాదిగల విశ్వరూప మహా సభను సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ నల్గొండ జిల్లా సాంస్కృతిక కార్యదర్శి చింత మధు, మిర్యాలగూడ, అడవిదేవులపల్లి మండల అధ్యక్షులు గంధం సాల్మన్, ఇంజమూరీ సైదులు, గ్రామ పెద్దలు, రాము, సైదులు రామకృష్ణ, సత్యనారాయణ, వెంకన్న ఉన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం కంపసాగర్ వాతావరణ హెచ్చరిక

**త్రిపురారం నవంబర్ 3 మనం న్యూస్:** హైదరాబాద్ వాతావరణం కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోయే ఐదు రోజుల లో అనగా తేదీ 4 నుంచి 8 నవంబర్ 2023 వరకు నల్గొండ, యాలాద్రి-భువనగిరి జిల్లాలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే సూచన ఉంది. కావున రైతు సోదరులు అప్రమత్తంగా ఉండి వరి కోతలు వాయిదా వేసుకోవాలి.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమం



**దామరచర్ల నవంబర్ 03 (మనం న్యూస్):** ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప దామరచర్ల అయ్యప్ప స్వాములకు మరియు ఇతర మాల ధారణ స్వాములకు స్థానిక కోదండ రామాలయంలో రేపటినుండి అనగా 4/11/2023 శనివారం నుండి, స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమము మొదలు పెడుతున్నామని తెలియజేయుచున్నాము. కావున ప్రతి ఒక్క స్వామి రేపు ఉదయం 8 గంటలకు అన్న ప్రసాదానికి సంబంధించిన టోకెన్ కంపల్సరిగా తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము. టోకెన్ తీసుకున్న వారికి మాత్రమే భోజన సౌకర్యం కలదని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇట్టి కార్యక్రమాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని మనవి. ఇట్టి కార్యక్రమం కేవలం దామరచర్ల గ్రామ స్వాములకు మాత్రమే అని గుర్తించగలరు.. అలాగే కమిటీ వారికి సహకరించగలరని మనవి.

## నేడు హాలియా పట్టణ కేంద్రంలో DSP ఆధ్వర్యంలో రోడ్ షో

**త్రిపురారం నవంబర్ 3 మనం న్యూస్ :** తేదీ 04-11-2023 నాడు హాలియాలో DSP అధినేతబిడా. విశారదన్ మహరాజ్ రోడ్ షోలి సాధించుకున్న తెలంగాణలో సబ్బండ కులాల రాజ్యాధికారానికై "ధర్మ సమాజ్ పార్టీ-ధర్మ యుద్ధం" అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా 04-11-2023 హాలియా పట్టణ కేంద్రంలో DSP ఆధ్వర్యంలో రోడ్ షో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి BC,SC,ST ప్రజలు,మేధావులు,అగ్రవర్ణ ప్రజాస్వామ్యవాదులు,విద్యావంతులు, నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరు. ప్రారంభ స్థలం: చెక్ పోస్ట్ ( 14 వ మైలు ) సమయం: మధ్యాహ్నం 01:00 గంటలకు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గం త్రిపురారం మండలంలో విస్తృతంగా ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ గడప గడపకు ప్రచారం కార్యక్రమం





**త్రిపురారం నవంబర్ 3 (మనం న్యూస్)** ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు, మాజీ మంత్రివర్యులు జానా రెడ్డి మరియు జై వీర్ రెడ్డి ఆదేశానుసారంలి త్రిపురారం మండల కేంద్రంలో ఈరోజు త్రిపురారం శివాలయం నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు గ్రామప్రజలతో మమేకమై గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన 6 హామీల గ్యారెంటీ కార్డులను ప్రతి ఇంటికి అందజేసి దళితులకు , గిరిజనులకు , మైనార్టీలకు , వృద్ధులకు, విద్యార్థులకు, మహిళలకు, నిరుద్యోగులకు , ఉద్యోగులకు ,బీదలకు , బడుగు బలహీన వర్గాలకు ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పార్టీ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అభయ హస్తం 6 హామీల గ్యారంటీలను అమలుచేస్తుందని వచ్చే ఎన్నికలలో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముడిమల్ల బుచ్చి రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ నాయక్,ఎంపీపీ అనుముల పాండమ్మ శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ప్రధన కార్యదర్శి అల్లంపల్లి జానయ్య, టౌన్ ప్రెసిడెంట్ అనుముల వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ పి బి శ్రీనివాస్,7వ వార్డ్ మెంబర్ అనుముల శ్రీనివాస్, సాగర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కసిరెడ్డి నరేష్ ,మండల యూత్ అధ్యక్షులు పి బి రవి, మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బాలక్రిష్ణ,యువ నాయకులు జై క్రిష్ణ,(డీలర్)నగిరి శ్రీనివాస్ ,శ్యామ్ సుందర్ రెడ్డి,సోమిరెడ్డి,సైదయ్య, వల్లపు రెడ్డి జాన్ రెడ్డి,అనుముల శ్రీనివాస్ ,నగిరి అశోక్, పజ్జూరి శ్రీను,అనుముల నాగయ్య, సింగం శంకర్, పల్లెబోయిన రామలింగం, పందు,వలసాని శంకర్,బోయ రవి,జితేందర్,కలకోటి అంజి,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పులిగిల్ల సుంకిశాల గ్రామాల్లో బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాలు



**వలిగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):** వలిగొండ మండలంలోని పులిగిల్ల, సుంకిశాల గ్రామాలలో శుక్రవారం బిఆర్ఎస్ బూత్ కమిటీ సమావేశాలు ఇంచార్జ్ కొమురెల్లి సంజీవరెడ్డి, దేగల పాండు యాదవ్, చెరుకు శివయ్య, నోముల మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ పైల రాజా వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యమని మరోసారి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డికి అవకాశం ఇచ్చి అసెంబ్లీకి పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు వెంకట్ రెడ్డి, నరసింహ, ఎంపీటీసీ ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేష్, రామ్ రెడ్డి, రవీందర్ రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి అధికారంలోకి వస్తే ప్రజల జీవితాలు మారుతాయి

**- భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు**



**భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా శుక్రవారం భువనగిరి పట్టణం సావర్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై హౌసింగ్ బోర్డు కాలనీ, ఎల్ బి నగర్, బాహర్ పెట్లలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ని గెలిపించాలని కోరుతూ భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ తనను ఎమ్మెల్యే గా గెలిపిస్తే భువనగిరి పట్టణంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనకు ఐటీ పరిశ్రమను నెలకొల్పుతానని తద్వారా ముప్పై వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తానని, భువనగిరిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను కట్టిస్తానని అన్నారు. వీరితో పాటుగా ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్లా నర్సింగరావు, పట్టణ అధ్యక్షులు పాద రాజు ఉమాశంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంచేద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, కవితా నర్సింహ చారి, విజయ్ కుమార్, సుమ వెంకటేష్, బొర్రా రాకేష్, పట్నం శ్రీనివాస్, బిజెవైఎం నాయకులు పట్నం కపిల్, పుల్ల శివ, జిల్లా నాయకులు కోళ్ల బిక్షపతి, రాత్నపురం శ్రీశైలం, అడ్వకేట్ విజయ్ భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లావణ్య, వైజయంతి, దొంత సుమిత్ర, ఉడుత భాస్కర్, యాట వెంకటేష్ ,తుమ్మల నగేష్, ఏర్పుల శివ, గిరిధర్ చారి, ఆకుతోట రామకృష్ణ, పల్లేపాటి వేణు, సత్యవతి, రమేష్, నగేష్, కిషన్ జీ,కృష్ణ చారి, రామకృష్ణ, ఉషా కిరణ్, ఉపేందర్, కోల్లోజు సతీష్, సంతోష్, దిలీప్, వేణుమాధవ్, శ్రీను, రవీందర్, కిరణ్, శ్రీకాంత్, రాజు, గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**- కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్న యువత టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య**



**యాదగిరిగుట్ట, నవంబర్ 3 (మనం న్యూస్)** కాంగ్రెస్ పార్టీకి ఆదరణ రోజుకు పెరుగుతున్నదని పలు పార్టీలకు చెందిన యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజక వర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్టలో కాంగ్రెస్ పార్టీలోకి వివిధ పార్టీల నుంచి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, ఆలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీ బీర్ల ఐలయ్య సమక్షంలో యాదగిరిగుట్ట టౌన్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గుండ్లపల్లి అజయ్ త్రివేది గౌడ్ ఆధ్వర్యంలో సుమారు 100 మంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం ఐలయ్య మాట్లాడుతూ యువత కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. కొందరు డబ్బునే నమ్ముకుని ప్రజల ముందుకు వస్తున్నారని వారికి తగిన సమయంలో ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. డబ్బు బలం కాదు ప్రజా బలం తో ముందుకు వెళ్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండ్లపల్లి రాము గౌడ్, బొజ్జ సాంబేష్ తదితరులు పాల్గొన్నారు.

# కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిట్టా వర్గీయులు



**వలిగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి వర్గీయులు వలిగొండకు చెందిన చిలుకూరు సత్తిరెడ్డి, గ్రామపంచా యతీ వార్డ్ మెంబర్ బొల్లు శ్రీనివాస్, కూర రవి, కూర వెంకన్న, కంకల శ్రీనివాస్, లగ్గొని వెంకటేష్, కొండూరు సురేష్ లు శుక్రవారం భువనగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షం లో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భం గా అనిల్ కుమార్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తామంతా కలిసికట్టుగా అనిల్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామని వారన్నారు. భువనగిరి ఖిల్లా పై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, ఎంపీపీ నూతి రమేష్, వలిగొండ మాజీ సర్ప ంచ్ పబ్బు ఉపేందర్ బోస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి, పలుసం సతీష్, ఎలిమినేటి సత్యనారాయణ, కాసుల వెంకన్న, కొండూరు సాయి, పబ్బు సురేందర్, బత్తిని సహదేవ్, దండ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సిద్దార్థ



**అడవిదేవులపల్లి, నవంబర్ 3, (మనం న్యూస్):** అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల గ్రామ పంచాయితీకి చెందిన బొల్లేపల్లి మంగమ్మ (96) వృద్ధాప్యంతో మృతి చెందగా విషయం తెలిసిన ఎన్బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ శుక్రవారం మృతురాలి స్వగృహనికి చేరుకొని నివాళులర్పించినారు.కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. అనంతరం మండలంలోని బంగారుకుంటతండా గ్రామానికి చెందిన ఆజ్మీరా కృష్ణ ఇటీవల మృతి చెందడంతో ర ఎన్ బిఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట ఎంపిపి ధనావత్ బాలాజీనాయక్, మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు సూర్యనాయక్, ఏఎంసి డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనునాయక్, సర్పంచులు పెరుమాళ్ళ శ్రీనివాస్, కుర్ర సుజాత, మాజీ ఎంపిటిస్ చందునాయక్ (సుమన్ )మాజీ సర్పంచులు పాతూలోతు బాలాజీనాయక్, ధైద వెంకయ్య తదితరులున్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించుకోవాలని పోలీస్ కవాత్




**వలిగొండ, నవంబర్ 3 (మనం న్యూస్):** అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని కోరుతూ శుక్రవారం వలిగొండ మండల కేంద్రంలో పోలీస్ కవాత్ నిర్వహించారు. ఎన్నికలవేళ ఎవరైనా శాంతి భద్రతలను ఉల్లంఘించి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని రామన్నపేట సిఐ మోతి రామ్ అన్నారు. అదేవిధంగా త్వరలో జరిగే ఎన్నికలకు ప్రతి ఒక్కరు సహకరించాలని, ఏమైనా విఘాతాలకు పాల్పడితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని ఆయన హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరుపుకునేందుకు అందరు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమైన పోలీస్ కవాత్ పాత ఎమ్మార్వో కార్యాలయం వెలువర్తి రోడ్డు మెయిన్ రోడ్డు నుండి కొత్త బస్టాండ్ వరకు ఇంకా పలు ప్రధాన వార్డులలో పెద్ద ఎత్తున పోలీసులు ఆయుధాలు చేత భూనీ ఈ కవాతును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ, మోత్కూర్, ఆత్మకూర్ ఎస్సైలు పెండ్యాల ప్రభాకర్, శ్రీకాంత్ రెడ్డి, నాగరాజ్, వలిగొండ ఏఎస్ఐ శ్యాంసుందర్ రెడ్డి పాల్గొన్నారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న పడాల శ్రీనివాస్

**-ఆలేరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా**

**- బిజెపి అభ్యర్థి పడాల శ్రీనివాస్**





**యాదగిరిగుట్ట ,నవంబర్ 3 (మనం న్యూస్)** బిజెపి అధిష్టానం పడాల శ్రీనివాసును ఆలేరు నియోజకవర్గ బిజెపి అభ్యర్థిగా ప్రకటించడంతో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకునేందుకు యాదగిరిగుట్టకు వచ్చిన ఆయనకు బిజెపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు .అనంతరం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు ఆశీర్వచనం చేశారు. స్వామి వారి తీర్థ ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి ఆలేరు నియోజకవర్గ అభ్యర్థి పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ హైదరాబాదుకు కూతవేటు దూరంలో ఉన్నటువంటి యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించాలని అన్నారు. బిజెపి అధిష్టానం తనకు ఆలేరు నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా ప్రకటించడం ఉద్యమకారులను పనిచేసే వ్యక్తులను గుర్తించడం జరిగిందని అన్నారు. బిజెపి అధిష్టానం తనను గుర్తించి ఆలేరు నియోజకవర్గ బిజెపిగా ప్రకటించడం కొండంత బలాన్ని ఇచ్చిందని అన్నారు. ప్రచారంలో బిజెపి ఏమాత్రం వెనుకబడలేదని నాలుగైదు రోజుల్లోనే ఆలేరు నియోజకవర్గంలో బిజెపి సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాఘవుల నరేందర్, రచ్చ శ్రీనివాస్ , బెలిదె అశోక్, కళ్లెం శ్రీనివాస్ శ్రీనివాస్ భువనగిరి శ్యామ్, తాళ్ల భాస్కర్ రెడ్డి, నంగనూరి బాలరాజు, సత్యనారాయణ, బొమ్మగాని రాజమణి, నారాయణ , సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ...

**- కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సెంటర్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్...**



**భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుండి ప్రారంభమైందని, రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే తెలిపారు. శుక్రవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలో ఆయన మీడియా సెంటరును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ శుక్రవారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల అయి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైనదని, ఈనెల 10 వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, వచ్చిన నామినేషన్లను 13 వ తేదీన పరిశీలించడం జరుగుతుందని, ఈనెల 15 వ తేదీన అభ్యర్థులు ఉపసంహరణ చేసుకోవాలనుకుంటే చివరి తేదీగా నిర్ణయించినట్లు తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ సాఫీగా జరిగేందుకు జిల్లాలోని రెండు నియోజక వర్గాలైన భువనగిరి, ఆలేరు రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో హెల్ప్ డెస్కు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని, క్షేత్రస్థాయిలో బృందాలు నిఘా నిర్వహిస్తున్నాయని, ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబరు లేదా సి -విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్...



**భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** భువనగిరి మండలం అనంతరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొబ్బల మీనా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ పల్లెపాటి నరసింహ, పోల రాములు, ముదుపుల శ్రీధర్ రెడ్డి, కొండం వెంకటేష్, పాటి రాం రెడ్డి, పల్లెపాటి నరేందర్, మచ్చ రమేష్, పోల నవీన్, మచ్చ రాజు, మచ్చ సతయ్య, కొండం వసంత, కొంగల అండాలు, పల్లెపాటి ఏడ్ల జంగమ్మ, పిడుగు యశోద, మరి కొంత మంది వారి అనుచరులతో కాంగ్రెస్ పార్టీని వీడి ఎమ్మెల్యే, సుజల దాత పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ చిందం మల్లిఖార్జున, ఎంపీటీసీ సామల వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షులు బొట్టు మల్లేశం, మాజీ సర్పంచ్ విట్టల్, రఘురామాయ్య, మహిళా అధ్యక్షురాలు కళ్లెం సుజాత, పొట్ట లావణ్య, యూత్ మండల్ ప్రధాన కార్యదర్శి పోల ప్రవీణ్ కుమార్, చిందం హరిబాబు, చిగురుపల్లి సోమయ్య, ఒగ్గు శివకుమార్, గుమ్ముల మధు, పల్లెపాటి కొండల్, మధిర వినోద్, గుమ్ముల ప్రవీణ్, కొంగల వెంకటేష్, రాంపల్లి అంజన్ కుమార్, బండిరాళ్ళ బలరాం, తక్కల్లా అశోక్, సోమన రాజు, పల్లెపాటి అంజయ్య, ఏడ్ల నాగరాజు, రాంపల్లి అంజన్ కుమార్, పల్లెపాటి సురేందర్, బుగ్గ వెంకటేష్ తదితరులు పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం ప్రారంభించిన నకెరకంటి రామలింగం గౌడ్



**చండూరు - నవంబర్ 3 (మనం న్యూస్)**అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా...మునుగోడు నియోజకవర్గంలో కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి యొక్క గెలుపు కోసం చండూరు మున్సిపాలిలోనీ 5వ వార్డ్ ఇంచార్జ "నకిరేకంటి రామలింగంగౌడ్ పిలుపుమేరకు ఈరోజు ప్రచారం ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమంలో కొంపెల్లి వెంకటేష్, నకిరేకంటి లింగస్వామి, ఇడికూడా శ్రీను, బోయపల్లి జంగయ్య, బొల్లం అశోక్, సిలివేరు బిక్షపతి, పెద్దబోయిన సాయి, బొల్లం స్వామి, కొండ శ్రీకాంత్, పెద్ద బోయిన గణేష్, బొల్లం మధు, కొంపెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు...

# కారెక్కిన ఖైరతాబాద్ భాజపా యువ నాయకుడు పల్లపు గోవర్ధన్



**చింతపల్లి నవంబర్ 3 (మనం న్యూస్):** ఖైరతాబాద్ భాజపా యువ నాయకులు పల్లపు గోవర్ధన్ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ లో శనివారం చేరారు.

# భాజపాతోనే సుస్థిర పాలన సాధ్యం: కేతావత్ లాలూ నాయక్



**చింతపల్లి నవంబర్ 3 (మనం న్యూస్):** భాజపాతం సుస్థిర పాలన సాధ్యమవుతుందని దేవరకొండ భాజపా బలపరిచిన అభ్యర్థి కేతావత్ లాలు నాయక్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్ (మాల్) తో పాటు గురువారం ఆయన రోడ్డు మార్గంలో మండల కేంద్రంతో పాటు దేవరకొండకు వెళ్లారు. ఈ క్రమంలో భాజపా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, భాజపా మండల పార్టీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, దావా శ్రీనివాస్, కుర్మపల్లి గ్రామ సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, బొడ్డు మహేష్ గౌడ్, కనిగిరి గోవర్ధన్, సందపట్ల రాజేష్ సాగర్, ముడిగ వెంకటయ్య యాదవ్, పల్లపు శ్రీనివాస్, పోలగొని బాలరాజుశ్రీనితదితులున్నారు.

# కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రాజగోపాల్ రెడ్డి



**చండూరు-నవంబర్ 3 ( మనం న్యూస్)** చండూరు మండలం కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించడానికి ప్రతి ఒక్క కార్యకర్త కంకణ బద్ధులై పని చేయాలని అన్నారు. కార్యకర్తలను అందర్నీ కంటికి రెప్పలా చూసుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోడి గిరి బాబు, మరియు గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య కార్యకర్తలు, నాయకులు, పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పాలనలోనే అభివృద్ధి...



**భువనగిరి, నవంబర్ 3 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి సమక్షంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు వారితో పాటు 700 మందికి పైగా ముస్లిం మైనారిటీలు భువనగిరి పట్టణంలో స్థానిక ఏకే గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మైనారిటీల సంక్షేమానికి చేసే పథకాలకు ఆకర్షితులై మరియు నియోజకవర్గంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి మైనారిటీల కోసం ఈద్గా స్థల కేటాయించి మైనారిటీల అభివృద్ధికి పాటుపడుతున్ననందుకు వారి గెలుపుకు మద్దతుగా శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ కొలుపుల అమరేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల (CONSUMERS) డే




**మునుగోడు నవంబర్ 03(మనం న్యూస్)** మునుగోడు మండల కేంద్రంలో ఎలక్ట్రికల్ సబ్ డివిజన్ లో విద్యుత్ వినియోగదారుల దినోత్సవం శుక్రవారం రోజున ఆఫీస్ లో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న మూడు మండలాలు మునుగోడు, చండూరు, గట్టుపల్, మండలాల విద్యుత్ వినియోగదారుల తమ యొక్క సమస్యలు గురించి దరఖాస్తులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ ఆఫీసర్, ఏడిఈ పి. నాగేశ్వరరావు, మునుగోడు ఏఈ ఎన్ సురేష్, చండూరు ఏఈ వి. శ్రీనివాసరావు, గట్టుప్పల్ ఏఈ పి. ప్రవీణ్, జె ఏ ఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే కఠిన చర్యలు:ఎస్సై ఇరుగు రవి



**చిట్యాల, నవంబర్ 03(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామంలో శుక్రవారం పోలీస్ వారు గ్రామానికి విచ్చేసి, రానున్న ఎన్నికల దృష్ట్యా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సోషల్ మీడియాలో,వాట్సాప్ గ్రూపులలో, ఒకరిపై ఒకరు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, వివాదస్పద పోస్టులు, వీడియోలు, ఫోటోలు, పెట్టవద్దని, పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా తమకు సమాచారం అందించాలని కోరారు. శాంతి భద్రతలకు ఎలాంటి ఆటంకం రాకుండా, వివాదాలకు చోటు ఇవ్వకుండా ఉండాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు.